



4-1 4-1

# ఒరునాయగమాయ్ ఒరునాయగమాయ్

# BOMMALA NALAIRAM








ASMAD GURUBHYO NAMAHA

SRIMATHE RAMANUJAYA NAMAHA









4-1 ORUNAYAGAMAY

**PADMAJA AMMA GARIKI DASOHAM**





**ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR**

**తిరువాయి మొజి*** 4 వ పత్తు - 1. ఒరునాయగమాయ్ (3231- 3241)

*1. ఒరు నాయగమాయ్ । ఓడ ఉలకుడ నాండవర్ ।
కరు నాయ్ కవరంద కాలర్ । శిదైగియ పానైయర్ ॥
పెరు నాడు కాణ । ఇమ్మైయిలే పిచ్చై తాం కొళ్వర్ ।
తిరు నారణన్ తాళ్ । కాలం పెర చిందిత్తు ఉయిమినో ॥ (2) 3231
2. ఉయి మిన్నిరై కొణరందు । ఎన్ను ఉలగాండ వర్ । ఇమ్మైయే
తం ఇన్ శువై మడవారై । పిరర్ కొళ్ళ తాం విట్టు ॥
వెమ్మి నొళి వెయ్యిల్ । కానగం పోయ్ క్కు మై దిన్బర్ గళ్ ।
శెమ్మిన్ ముడి తిరుమాలై । విరైందు అడి శేర్మినో ॥
3. అడిశేర్ ముడి ఇన రాగి । అరశర్ గళ్ తాంతొజ* ।
ఇడిశేర్ మురశంగళ్ । ముర్ట్రత్తు ఇయంబ ఇరుంద వర్ ॥
పొడిశేర్ తుగ ళాయ్ । పోవర్ గళ్ ఆదలిల్ నొక్కెన ।
కడిశేర్ తుజా*య్ ముడి । కణ్ణన్ కజ*ల్ గళ్ నినైమినో ॥
4. నినైప్పాన్ పుగిల్ కడల్ ఎక్కలిల్ । నుణ్ మణలిల్ పలర్ ।
ఎనైత్తోరు కంగళుం । ఇవ్వులగాండు కజిం*దవర్ ॥
మనైప్పాల్ మరుంగర । మాయద లల్లాల్ మర్ట్రు క్కండిలం ।
పనై త్తాళ్ మదకళి రట్టవన్ । పాదం పణిమినో ॥
5. పణిమిన్ తిరువరు ళెన్నుం । అంశీద పైం పూం పళ్ళి ।
అణిమెన్ కుజ*లార్ । ఇన్బ క్కలవి అముదుండార్ ॥
తుణి ముస్బు నాల । పల్ ఏజై*యర్ తామిజి*ప్ప చ్చెల్వర్ ।
మణి మిన్ను మేని । నం మాయవన్ పేర్ శొల్లి వాజ్* మినో ॥
6. వాజం*దార్ గళ్ వాజం*దదు । మామజై** మొక్కులిల్ మాయందు మాయందు ।
ఆజం*దార్ ఎన్రల్లాల్ । అన్రు ముదల్ ఇన్రు అరుదియా॥
వాజం*దార్ గళ్ వాజం*దే నిర్బర్ । ఎన్బదిల్లై నిర్కురిల్ ।
ఆజం*దార్ కడర్ పళ్ళి । అణ్ణల్ అడియవర్ ఆమినో ॥
7. ఆమిన్ శువై అవై । ఆరోడు అడిశిల్ ఉండు ఆరంద పిన్ ।
తూమెన్ మొజి* మడవార్ । ఇరక్క పిన్నుం తూర్ట్రువార్ ॥
ఈమిన్ ఎమక్కు ఒరు తుర్ట్రు ఎన్రు । ఇడరు వర్ ఆదలిన్ ।
కోమిన్ తుజా*య్ ముడి । ఆది అంశోది గుణంగళే ॥

8. కుణంగొళ్ నిరైపుగజ్* మన్నర్ । కొడై క్కడన్ పూండిరుందు ।
ఇణంగి ఉలగు ఉడ నాక్కిలుం । ఆంగవనై ఇల్లార్ ॥
మణం కొండ పోగత్తు మన్నియుం । మీళ్వర్ గళ్ మీళ్విల్లై ।
పణంగొళ్ అరవణై యాన్ । తిరునామం పడిమినో ॥
9. పడిమన్ను పల్ గలన్ పర్ట్రోడు అరుత్తు । ఐంబులన్ వెన్రు ।
శెడిమన్ను కాయం శెర్ట్రార్ గళుం । ఆందవనై ఇల్లార్ ॥
కుడిమన్ను ఇన్ శువర్గం ఎయిదియుం । మీళ్వర్ గళ్ మీళ్విల్లై।
కొడిమన్ను పుళ్ళుడై । అణ్ణల్ కజ*ల్ గళ్ కురుగమినో ॥
10. కురుగ మిగ ఉణర్వత్తోడు నోక్కి । ఎల్లాం విట్ట ।
ఇరుగల్ ఇరప్పెన్నుం । జ్ఞానిక్కుం అప్పయన్ ఇల్లైయేల్ ॥
శిరుగ నినైవదోర్ పాశం ఉణ్డాం । పిన్నుం వీడిల్లై ।
మరుకలిల్ ఈశనై పర్ట్రి । విడా విడిల్ వీడు అహ్ దే ॥
*11. అహ్ దే ఉయ్య ప్పుగుమా రెన్రు । కణ్ణన్ కజ*ల్ గళ్ మేల్ ।
కొయ్ పూం పొజి*ల్ శూజ్* । కురుగూర్ చడగోపన్ కుర్ట్రేవల్ ॥
శెయ్ కోలత్తాయిరం । శీర్ తొడై ప్పాడల్ ఇవైపత్తుం ।
అహ్ కామల్ కర్బవర్ । ఆజ్* తుయర్ పోయ్ ఉయ్యర్ ప్పాలరే ॥ (2) 3241

THIRUVAMOZHI



4-1 ORUNAGAMAY




AVATHARIKA

అధికారం అశాశ్వతమైతే మరి శాశ్వతమేది? మనం దేనిని ఆశ్రయించాలి??

తి.మొ.(4-1) ఒరునాయగమాయ్
అవతారిక: శ్రియఃపతిని సంశ్లేషంతో (3-10)శన్మమ్ పలపలలో ప్రీతులైన ఆళ్వార్లు... పరాత్పరుడిని విడచి అల్పములు, అస్థిరములు, నశ్వరములు అయిన ఐశ్వర్యాదులను కోరుకునే సంసారులకు.. వాటన్నిటిని వదలి, పరమమైన స్వామి శ్రీపాదములను ఆశ్రయించండి అంటూ ఉపదేశం చేస్తున్నారు.

27-1-2022













# 4-1 ORUNAGAMAY

T H I R U V A M O Z H I

తి.మొ.(4-1-1) పాశురంలో "ఏకాధిపత్యంగా చిరకాలము లోకాలన్నిటినీ పరిపాలించిన మహారాజులు కూడా నల్లకుక్కచే కరువబడిన కాళ్ళతో, పగిలిన కుండలతో, అందరూ చూసే విధంగా ఈ లోకమందే భిక్షను ఎత్తే స్థితికి వస్తారు. కావున నిరుపాధిక స్వామియైన శ్రియఃపతి శ్రీపాదములను కాలము వ్యర్థము చేయక, ధ్యానించి ఉజ్జీవించండి" అని అధికారం, ఐశ్వర్యం నశ్వరమైనదని పరోపదేశం చేస్తున్నారు స్వామి నమ్మాళ్వార్లు.





THIRUNAARANAN
THAAL=SRIMANNAARAYANA
PADHALU

## PASURAM 1

## 27-1-2022

SRIYAHPATHI




























THIRUVAMOZHI 4-1 ORUNAGAMAY





తి.మొ.(4-1-2) పాశురంలో పదవీభ్రష్టుల పతనపరంపరను చెప్తూ, "పన్నులు కట్టి మీరు బ్రతకండి అని సామంతులతో పలికే లోకాలను పరిపాలించే మహారాజులు కూడా ఈ జన్మమందే శత్రువులచే జయింపబడి, తమ ప్రియురాళ్ళై ఆనందరసాన్ని అందించే స్త్రీలను కూడా తమంత తామే శత్రురాజులకు అప్పగించి,... క్రూరమైన, జనసంచారం లేని ఎండమావులతో కూడిన అడవులకు పోయి బాధలు పడతారు కావున ఎర్రని కాంతి కల కిరీటధారి ఆ శ్రియఃపతి శ్రీ పాదములను శీఘ్రముగా ఆశ్రయించండి" అంటూ హితం చెబుతున్నారు ఆళ్వార్లు.



DROUPADHI, PANDAVULU





PASURAM 2




kazhiyur varadan's blog

Visit

BHARATHAZHWAN — THE EMBODIMENT OF TOTAL...











**THIRUVAMOZHI**

సంపద అశాశ్వతం, భోగములు అశాశ్వతం... మరి ఏది శాశ్వతం?

తి.మొ.(4-1-3) పాశురంలో "ఇతర రాజులు తమ కిరీటములను పాదములయందు చేర్చి ఆశ్రయించినా, వారిని లక్ష్యపెట్టని చక్రవర్తులు పిడుగు చప్పుడు వంటి ధ్వని గల మృదంగవాద్యములు తమ ముంగిట మ్రోగుతూ ఉండగా సుఖించేవారు,....
రాజ్యశ్రీని కోల్పోయాక వారే ధూళితో సమానంగా గుర్తింపు లేకుండా అయిపోతారు. కనుక వెంఠనే పరిమళభరిత తులసిమాలాలంకృత కిరీటధారి శ్రీకృష్ణపరమాత్మ శ్రీపాదములను ధ్యానించండి" అంటూ భగవత్పాదదాసులుగా తరించమని ఉపదేశిస్తున్నారు ఆళ్వార్లు.















తి.మొ.(4-1-4) పాశురంలో "అనేకయుగాలలో ఈ లోకమును పరిపాలించి గతించినవారు సముద్రతీరంలోని ఇసుకలోని సూక్ష్మరేణువుల వలె మిక్కిలిగా ఉంటారు, వీరంతా తాముండే ఇల్లు కానీ, ప్రక్క స్థలం కానీ గుర్తులేకుండా నశించిపోవడమే కానీ మరొక విధంగా చూడలేము. కనుక తాటిచెట్టువంటి పాదములు కల మదగజమును సంహరించిన వాని (కణ్ణపిరాన్) శ్రీపాదములను ఆశ్రయించండి" అంటూ ఆదేశిస్తున్నారు ఆళ్వార్లు.





Different Truths

Tales from Srimad Bhagavatam: Kuvalayapida...

Visit

**4-1 ORUNAYAG AMAY**

తి.మొ.(4-1-5) పాశురంలో "అందమైన చల్లని పుష్పశయనమందు పవళించి అనుగ్రహించండి అంటూ అలంకృత మృదువైన కేశపాశం గల స్త్రీల కలయికలోని ఆనందరసాన్ని అనుభవించే చక్రవర్తులు.. , రాజ్యభ్రష్టులైన పిదప చిన్నవస్త్రం ముందు భాగంలో వ్రేలాడుతూ ఉండగా ఆ చపలులైన స్త్రీలు ఎగతాళి చేస్తున్నప్పటికీ వారి వద్దకే చేరుతారు.. (సుందరాంగనుల గాఢాలింగనాదులు కూడా అస్థిరములు) కనుక నీలమణి వలె ప్రకాశించే తిరుమేని కల మన మాయావి పరమాత్మ యొక్క తిరునామములు చెప్పి సుఖించండి" అంటూ ఉపదేశిస్తున్నారు ఆళ్వార్లు.

**PASURAM 3,4,5**













దానధర్మాలు చేసి స్వర్గాన్ని పొందినా అదీ అశాశ్వతమే!!!
మరి ఏది శాశ్వతమ్?
ఆళ్వార్లేమి అనుగ్రహిస్తున్నారు???




తి..మొ.(4-1-6) పాశురంలో "సుఖంగా జీవించి ఉన్నవారు ఆ సుఖం పెద్దవర్షంలో వచ్చే బుడగ వలె నశించి నశించి క్రింద పడడమే తప్ప ఆనాటి (సృష్టి ప్రారంభం) నుండి ఈనాటి వరకు సుఖపడ్డవాళ్ళు ఉన్నారు అనే మాటే లేదు,.... (కనుక సుఖం) స్థిరంగా ఉండాలంటే లోతైన నిండైన సముద్రంపై పవళించిన క్షీరసాగరశాయికి దాసులు అవండి" అంటూ లౌకిక సుఖం అశాశ్వతం అని ఉపదేశం చేస్తున్నారు స్వామి నమ్మాళ్వార్లు.







తి..మొ.(4-1-7) పాశురంలో "రుచికరమైన షడ్రసములతో కూడిన భోజనం చేసి నిండుగా ఉన్న తర్వాత... చక్కని మృదువైన మాటలతో సుందరాంగనలు తినమని బ్రతిమలాడగా మరల భుజించి, భుక్తాయాసపడే రాజులు రాజ్యశ్రీ కోల్పోయాక.. అదే స్త్రీల ముంగిట ఒక ముద్ద పెట్టమని యాచిస్తూ తిరుగుతారు. కనుక తులసిమాలాలంకృత కిరీటధారి, నిరవధిక తేజోమూర్తి అయిన పరమాత్మ గుణములను అనుసంధించండి" అంటూ ఉపదేశం చేస్తున్నారు స్వామి నమ్మాళ్వార్లు.




తి..మొ.(4-1-8) పాశురంలో "మంచిగుణము, గొప్ప కీర్తి, ఔదార్యమనే స్వభావములు కలిగి ఉండి లోకాలను రక్షిస్తున్నప్పటికీ వారు ఆ భగవంతుని ఆశ్రయించని యెడల గొప్పభోగాన్ని పొందినా కూడా దానినుండి భ్రష్టులవుతారు కనుక భోగ నాశనం కాకుండా... పడగలు కల ఆదిశేషుని పడకగా కల స్వామి యొక్క తిరునామములు యందు ఆసక్తి కలిగి ఉండండి" అంటూ... ఎంత చక్కగా పరిపాలించినా సర్వేశ్వరుని ఆశ్రయించకపోతే పతనం తప్పదు, పరమాత్మే పరమ ప్రాప్యము అని ఉపదేశం చేస్తున్నారు స్వామి నమ్మాళ్వార్లు.



**PASURAM 6,7,8**









ఆత్మానుభవం అల్పానందాన్నిస్తే, నిరతిశయ ఆనందం ఎలా లభిస్తుంది?




తి..మొ.(4-1-9) పాశురంలో "పరంపరగా సంప్రాప్తమైన భూమిని, అనేక ఆభరణములను సవాసనగా వదిలేసి పంచేంద్రియములను జయించి, చెట్లు మొలచిన విధంగా శరీరాన్ని కష్టపెట్టినవారు.. భోగ్యమైన సుఖాన్నిచ్చే స్వర్గాన్ని పొందినా, పరమాత్మను ఆశ్రయించకపోతే ఆ స్వర్గం నుండి కూడా మళ్ళవలసినదే! కావున మరలనక్కరలేకుండా గరుడధ్వజుని శ్రీపాదములను ఆశ్రయించండి " అంటూ స్వర్గసుఖం కూడా అశాశ్వతం అని ఉపదేశం చేస్తున్నారు స్వామి నమ్మాళ్వార్లు.




తి..మొ.(4-1-10) పాశురంలో "మనస్సును విషయములనుండి మళ్ళించి, జ్ఞానస్వరూపుడైన ఆత్మతో చేర్చి, చక్కగా అనుసంధించి, సమస్తాన్ని వదలి, (స్వల్పమైన ఆనందానుభవాన్నిచ్చే) ఆత్మానుభవం అనే కైవల్యాన్నే మోక్షమని తలచిన జ్ఞానవంతునికి కూడా పరమప్రయోజనమైన భగవదాశ్రయణం కనుక లేకపోతే తక్కువ పురుషార్ధములను తలంచుటకు తగిన బంధము ఏర్పడుతుంది మరియు దోషగంధమే లేని సర్వేశ్వరుని ఆశ్రయించి శరీరాన్ని విడువకపోతే (అంతిమస్మృతి లేని యెడల) ఆ కైవల్యమనే మోక్షం కూడా సిద్ధించదు కావున ఆ భగవత్ కైంకర్యమే పరమపురుషార్ధము." అంటూ ఆత్మానుభవం స్థిరమైనదే అయినా అల్పమైనది అని ఉపదేశం చేస్తున్నారు స్వామి నమ్మాళ్వార్లు.





PASURAM 9, 10, 11

తి..మొ.(4-1-11) పాశురంలో "నిండైన పూలతోటలతో చుట్టబడిన ఆళ్వార్ తిరునగరికి నిర్వాహకులైన శ్రీమత్ శఠకోపమునులు అంతరంగ కైంకర్యంగా ఆ స్వామి కళ్యాణగుణములను మాలగా కూర్చి గానరూపంగా చేసిన అందమైన వేయిపాశురములలో శ్రీకృష్ణపరమాత్మ దివ్య శ్రీచరణములను ఆశ్రయించడమే ఉజ్జీవనమని తెలిపే ఈ పదిపాశురములు ఏదీ వదలక అభ్యసించినవారు అగాధమైన దుఃఖసముద్రము పోయి ఉజ్జీవించుదురు" అని ఫలశృతిని కృప చేస్తున్నారు స్వామి నమ్మాళ్వార్లు.










PASURAM 10


# JAYAHO RAMANUJA





ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR


యతిరాజనాథవల్లి గోష్ఠి
4-2
పాలనాయ్
4-2
పాలనాయ్

# BOMMALA NALAYIRAM





JAYAHO RAMANUJA





ASMAD GURUBHYO NAMAHA

SRIMATHE RAMANUJAYA NAMAHA






**PADMAJA AMMA GARIKI DASOHAM**



PICS CREDIT

**ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR**

**తిరువాయి మొజి*** 4 వ పత్తు - 2. పాలనాయ్ (3242- 3252)

*1. పాలనాయ్ । ఏజు*లగు ఉండు పరివిని ।
ఆలిలై । అన్న వశం శెయ్యుం అణ్ణలార్ ॥
తాళిణై మేలణి । తణ్ణం తుజా*య్ ఎన్రే
మాలుమాల్ । వల్ వినై ఏన్ । మడవల్లియే ॥ (2) 3242
2. వల్లిశేర్ నుణ్ణిడై । ఆయిచ్చియర్ తమ్మొడుం ।
కొల్ల మై శెయిదు । కురవై పిణైందవర్ ॥
నల్లడి మేలణి । నారు తుజా* ఎన్రే
శొల్లుమాల్ । శూజ్* వినై యాట్టియేన్ । పావైయే ॥
3. పావియల్ వేద । నన్మాలై పలకొండు ।
దేవర్ గళ్ మా మునివర్ । ఇరైంజనిన్ర ॥

శేవడి మేలణి । శెం పొన్ తుజా* ఎన్రే
కూవుమాల్ । కోళ్ వినై యాట్టి ఏన్ । కోదైయే ॥
4. కోదిల వణ్ పుగజ్* । కొండు శమయి గళ్ ।
పేదంగళ్ శొల్లి । పిదర్టుం పిరాన్ పరన్ ।
పాదంగళ్ మేలణి । పైంపొన్ తుజా* ఎన్రే
ఓదుమాల్ । ఊజ్* వినై ఏన్ । తడం తోళియే ॥
5. తోళి శేర్ పిన్నై పొరుట్టు । ఎరుదు ఏజ్ తజీ*ఇ
క్కోళి యార్ । కోవలనార్ । కుడ క్కూత్తనార్ ॥
తాళిణై మేలణి । తణ్ణం తుజా* ఎన్రే
నాలునాళ్ । నైగిన్ర తాల్ । ఎన్ దన్ మాదరే ॥
6. మాదర్ మా మణ్ మడందై పొరుట్టు । ఏన మాయ్ ।
ఆది అంకాలత్తు । అగలిడం కీండవర్ ॥
పాదంగళ్ మేలణి । పైంబొన్ తుజా* ఎన్రే
ఓదుమాల్ । ఎయిదినళ్ ఎందన్ । మడందైయే ॥
7. మడందైయై । వణ్ కమల త్తిరు మాదినై ।
తడం కొళ్ తాల్ మార్పినిల్ । వైత్తవర్ తాళిన్ మేల్ ॥
వడం కొళ్ పూం తణ్ణం తుజా*య్ మలర్కే ।ఇవళ్
మడంగుమాల్ । వాణుదలీర్ । ఎన్ మడక్కొంబే ॥
8. కొంబుపోల్ శీదై పొరుట్టు । ఇలంగై నగర్ ।
అంబెరి ఉయిత్తవర్ । తాళిణై మేలణి ॥
వంబవిజ్* తణ్ణం తుజా*య్ మలర్కే । ఇవళ్
నంబుమాల్ । నాన్ ఇదర్కు ఎన్ శెయ్ గేన్ । నంగై మీర్ ॥
9. నంగైమీర్ నీరుం । ఒర్ పెణ్ పెర్టు నల్గి నీర్ ।
ఎంగనే శొల్లుగేన్ । యాన్ పెర్ర ఏజై* యై ॥
శంగెన్నుం శక్కర మెన్నుం । తుజా* ఎన్నుం ।
ఇంగనే శొల్లుం । ఇరాప్పగల్ ఎన్ శెయిగేన్ ॥
10. ఎన్ శెయ్ గేన్ ఎన్నుడై పేదై । ఎన్ కోమళం ।
ఎన్ శొల్లుం । ఎన్ వశం అల్లళ్ నంగై మీర్ ॥



# THIRUVAIMOZHI 4-2 PALANAY

వటపత్రశాయి సమస్తలోకాలను ఎందుకు కడుపులో పెట్టుకున్నాడు? రక్షించాలనా...!? లేదా చిన్న పిల్లవాడు కనుక ఏది తినాలో, ఏది తినకూడదో తెలియకనా..!?
పాలనాయ్ తి.మొ.
అవతారిక: ఈ తి.మొ.లో "ఆళ్వార్లు భగవదనుభవంలో సక్తమై మిక్కిలి అభినివేశంతో నాయికా అవస్థను పొందగా, ఆమెను గురించి తాయ్ మార్ (తల్లి) అవస్థలో సర్వేశ్వరునికి విన్నపం చేస్తున్నారు."









తి.మొ.(4-2-1) పాశురంలో "ఓ స్వామీ! బాలుడయి సప్తలోకాలను ఆరగించి, శ్రమలేకుండా లేతవటదళంపై శయనించిన వటపత్రశాయి యొక్క శ్రీపాద ద్వంద్వముయందున్న తులసి మీద వ్యామోహపడి బాధపడుతున్నది... క్రూరమైన పాపములు కల నాకు విధేయురాలైన నా కుమార్తె" అంటూ దుఃఖిస్తున్నారు పరాంకుశనాయిక తల్లి.
ఆళ్వార్, యెమ్బెరుమానార్, జీయర్, ఆచార్య దివ్య తిరువడిగళే శరణమ్🙏



VATAPATRASAI

## AVATHARIKA, PASURAM 1



Wikimedia Commons
File:Bhimasena and Draupadi.jpg - Wikimedia...
Visit



Flickr
Sougandhika pushpa |
Visit

PADMAJA AMMA GARIKI DASOHAM











ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR







# THIRUVAIMOZHI 4-2 PALANAY




PASURAM 2,3

ఎన్నడూ నోరు మెదపని నాయిక ఇప్పుడేమని పలవరిస్తోంది?
ఒక ఊరిని కాపాడిన వాని కన్నా, లోకాన్ని కాపాడిన వాని శ్రీపాదముల వద్దనున్న తులసి కావాలంటున్న పరాంకుశనాయిక!!!
ఎవరిని గురించి చెప్తున్నారో తెలుసుకుందామా?!!



తి.మొ.(4-2-2) పాశురంలో "తీగతో సమానమైన సన్నని నడుము కల గోపికలతో కూడి హద్దులేని చిలిపిపనులు చేసి, రాసక్రీడలాడిన శ్రీకృష్ణపరమాత్మ యొక్క విలక్షణమైన శ్రీపాదముల మీద ఉన్న పరిమళభరిత తులసి కావాలి అని నిత్యము అనుసంధిస్తుంది..., చుట్టుముట్టిన పాపములు కల నా యొక్క కుమార్తె" అంటూ బాధపడుతున్నారు పరాంకుశనాయిక తల్లి.






తి.మొ.(4-2-3) పాశురంలో "ఛందోబద్ధమైన వేదములయందున్న విలక్షణమైన పలు మాలికలను (పురుషసూక్తాదులను) తీసుకొని వచ్చి దేవతలు, మునులు స్తోత్రము చేయువిధంగా వేంచేసి ఉన్న స్వామి (వామనుని) యొక్క ఎర్రని శ్రీపాదములపై సమర్పించబడిన అందమైన స్పృహణీయమైన తులసినే కోరుతున్నది.... క్రూరపాపములు కల నాయొక్క పూమాల వంటి కుమార్తె" అంటూ విచారిస్తున్నారు పరాంకుశనాయిక తల్లి.





PADMAJA AMMA GARIKI DASOHAM

ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR

24-2-2022



VAMANA AVATAR









THIRUVAIMOZHI 4-2 PALANAY









తి.మొ.(4-2-4)పాశురంలో "దోషము లేని, ఉదారమైన సర్వేశ్వరుని గుణముల యందు వశపడినవారు.. ఆయా గుణముల వైలక్షణ్యాన్ని, ఉత్కర్షను చెప్పి జల్పించే విధంగా చేసిన ఉపకారకుడైన పరమపదనాథుని యొక్క శ్రీపాదములపై సమర్పింపబడిన వికసించిన స్పృహణీయమైన తులసినే కలవరిస్తుంది... అనాదిపాపములు కల నాయొక్క విశాలమైన భుజములు కల ఈమె" అంటూ పరాంకుశనాయికను గురించి చింతిస్తున్నారు ఆమె తల్లి.





4



25-2-2022

PASURAM 4,5




KUMBHA NRUTHYAM



GOPALUDU



PADMAJA AMMA GARIKI DASOHAM

తి.మొ.(4-2-5)పాశురంలో "అందమైన భుజములు కల, తనకు తగిన, నప్పిన్నై పిరాట్టి కొరకు ఏడు ఎద్దులను తడిమిన(సంహరించిన) గొప్ప బలం కల గోపాలుడు, కుంభనృత్యం చేసేవాడు అయిన శ్రీకృష్ణస్వామి శ్రీ పాదద్వంద్వముపై ఉన్న తులసినే కోరుతూ ప్రతిరోజూ శైథిల్యం చెందుతున్నది నా బిడ్డ" అంటూ పరాంకుశనాయికను గురించి కలత చెందుతున్నారు ఆమె తల్లి.

5

NAPPINAI PIRATTI



Nappinnai Piratti -





ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR




# THIRUVAIMOZHI 4-2 PALANAY

## 26-2-2022

## PASURAM 6,7









VARAHA AVATAR







తన మానసచోరిణి క్లేశపడుతుంటే తాను సుఖంగా,శుభ్రంగా ఎలా ఉంటాడు?
సిరులతల్లి సుకుమార వసతిగృహమెలా ఉంటుంది?
తెలుసుకుందామా!!??
తి.మొ.(4-2-6) పాశురంలో "నిరుపాధిక స్త్రీత్వము కల శ్లాఘ్యమైన(విలక్షణమైన) భూమిపిరాట్టి కొరకు వరాహముగా అయి కల్పాదియందు అందమైన కాలంలో.. విశాలమైన భూమిని (అణ్డభిత్తి నుండి) విడదీసిన వానియొక్క శ్రీపాదముల మీద సమర్పింపబడిన, వికసించిన, స్పృహణీయమైన తులసినే పలవరించేంతగా వ్యామోహం పొందినది నా కుమార్తె" అంటూ విచారిస్తున్నారు పరాంకుశనాయిక తల్లి.

## THUZHAI( TULASI )











తి.మొ.(4-2-7) పాశురంలో "ఓ ప్రకాశించే ముఖముకలవారా! నిత్యయవ్వనవతి, సుందరపద్మవాసిని, శ్రీమహాలక్ష్మిని తన విశాలమైన.. వనమాలాలంకృతమైన వక్షస్థలమున ధరించిన మాధవుని శ్రీపాదములందు మాలగా గ్రుచ్చబడిన అందమైన చల్లని తులసికి లొంగిపోయినది... నాకు భవ్యమైన సుకమారి" అంటూ పరాంకుశనాయిక తల్లి ఆవేదనపడుతున్నారు.

PADMAJA AMMA GARIKI DASOHAM

ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR





# THIRUVAIMOZHI 4-2 PALANAY









PASURAM 8 , 9

అగ్నిని చేతితో తడిమి, ధైర్యం చెప్పి, గుణవంతుని చేసి పంపారు!
అగ్ని భయపడడమేమిటి?
అగ్నికి ధైర్యం చెప్పిందెవరు??
స్త్రీ ధర్మమేమిటి?
పరతంత్రమైన జీవుని ధర్మమేమిటి??



తి.మొ.(4-2-8) పాశురంలో "ప్రబ్బలికొమ్మ వంటి సీత కొరకు లంకానగరమును బాణాగ్నితో నింపిన వాని (శ్రీరాముని) యొక్క శ్రీపాద ద్వంద్వముపై సమర్పింపబడిన పరిమళభరితమైన అప్రాకృత చల్లని అందమైన తులసిపుష్పాన్నే ఈమె కోరుకుంటోంది. ఓ పూర్ణులారా! నేను ఇందుకు (ఈ అభినివేశానికి) ఏమి చెయ్యగలను?" అంటూ వాపోతున్నారు పరాఙ్కుశ నాయిక తల్లి.

తి.మొ.(4-2-9) పాశురంలో "ఓ పూర్ణులారా! మీరూ ఒక అమ్మాయిని కని, పెంచారు కదా! ఏమి చెప్పను? నేను కన్న ఈ చపలురాలు శంఖమనీ, చక్రమనీ, తులసి అనీ రేయింబవళ్ళూ పలుకుతూ ఉంటుంది (కొండ ఎత్తినంత శ్రమగా పలవరిస్తూ కృశించి పోతుంది )... ఏం చేసేది?" అంటూ ఆరాటపడుతున్నారు పరాఙ్కుశ నాయిక తల్లి.






RAMA









PADMAJA AMMA GARIKI DASOHAM





ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR





# THIRUVAMOZHI 4-2 PALANAY

1-3-2022

పరమాత్మ యొక్క ఏ కీర్తిని గురించి చెబుతున్నారు ఆళ్వార్లు?
"ఇది వింటే మాకేంటి?" అంటారా!! మరి ఫలశృతిగా ఏమనుగ్రహించారో చూద్దామా!!!











తి.మొ.(4-2-10) పాశురంలో "పూర్ణులారా! ఏమి చేసేది? నా చిట్టితల్లి, సుకుమారి, మృదుస్వభావం కల నా కుమార్తె నాకు కూడా వశపడడం లేదు. ప్రకాశవంతమైన ఆభరణాలు కల వక్షస్థలముతో ఉన్న శ్రీకృష్ణపరమాత్మ శ్రీపాదముల చెంత ఉన్న తులసిని బంగారు ఆభరణాలు కల తన మృదువైన హృదయంపై ధరించాలని ఆశపడి కృశించిపోతున్నది" అంటూ పరాఙ్కుశనాయిక తల్లి ఇరుగుపొరుగు వారితో చెబుతున్నారు.





తి.మొ.(4-2-11) పాశురంలో "బాధించే (విరహ) దుఃఖమును పోగొట్టునట్టి మా కృష్ణుని శ్రీపాదముల విషయంగా అతిశయించిన కీర్తి గల కురుకాపురి స్వామియైన శ్రీమత్ శఠకోపమునులు అనుగ్రహించిన (సర్వేశ్వరుని) కల్యాణగుణములను స్పష్టంగా ప్రతిపాదించే వెయ్యిపాశురాలలో ఈ పది పాశురములను అభ్యసించినవారు.. గొప్పకీర్తి కల నిత్యసూరులతో సమానమవుతారు" అంటూ ఫలశృతిని కృప చేసారు స్వామి నమ్మాళ్వార్లు.





PASURAM 10,11





W Wikipedia
Alwarthirunagari Temple -
Visit





ADIYEN NAMBURU SIRISHA
RAMANUJA DASI GUNTUR

PADMAJA AMMA
GARIKI DASOHAM













# THIRUVAIMOZHI 4-2 PALANAY

## PASURAM 1-11 CHITRALU

VATAPATRASAI



RASALEELA with Gopikas



VAMANA AVATAR



PARAMPADHANADHUDU






THUZHAI ( TULASI )

SAPTHA VRUSHABHA BANJANA




VARAHA AVATAR



AMRUTHA MADANAM







RAMA





PARAMPADHAM



SANKU, CHAKRALU




KRISHNA N GOPIKA



PADMAJA AMMA GARIKI DASOHAM

ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR




# 4-3 కోపైవాయాళ్


4-3 కోపైవాయాళ్

# BOMMALA NALAYIRAM










ASMAD GURUBHYO NAMAHA

SRIMATHE RAMANUJAYA NAMAHA




4-3 KOVAIVAYAL



PADMAJA
AMMA GARIKI
DASOHAM



ADIYEN NAMBURU
SIRISHA RAMANUJA
DASI GUNTUR

*1. కోవై వాయాళ్ పొరుట్టు । ఏర్ట్రిన్ ఎరుత్తం ఇరుత్తాయ్ । మదిళ్ ఇలంగై
కోవై వీయ చ్చిలై కునిత్తాయ్ । కుల నల్ యానై మరుప్పొశిత్తాయ్ ॥
పూవై వీయా నీర్ తూవి । ప్పోదాల్ వణంగే నేలుం । నిన్
పూవై వీయా మేనిక్కు । ప్పూశుం శాందు ఎన్నెంజమే ॥ (2)
2. పూశుం శాందు ఎన్నెంజమే । పునైయుం కణ్ణి ఎనదు డైయ ।
వాశగం శెయ్ మాలైయే । వాన్ పట్టాడైయుం అః దే ॥
తేశ మాన అణి కలనుం । ఎన్ కై కూప్పు చ్చెయ్ గైయే ।
ఈశన్ జ్ఞాలం ఉండు ఉమిజం*ద । ఎందై ఏక మూర్తిక్కే ॥
3. ఏకమూర్తి ఇరుమూర్తి । మూన్రు మూర్తి పలమూర్తి
యాగి । ఐందు పూదమాయ్ । ఇరండు శుడరాయ్ అరువాగి ॥
నాగం ఏరి నడు క్కడలుళ్ తుయిన్ర । నారాయణనే । ఉన్
ఆగం ముర్ట్రుం అగత్తు అడక్కి । ఆవి అల్లల్ మాయత్తదే ॥
4. మాయత్తల్ ఎణ్ణి వాయ్ ములై తంద । మాయప్పేయ్ ఉయిర్
మాయత్త । ఆయ మాయనే । వామననే మాదవా ॥
పూత్తణ్ మాలై కొండు । ఉన్నై ప్పోదాల్ వణంగే నేలుం । నిన్
పూత్తణ్ మాలై నెడు ముడిక్కు । పునైయుం కణ్ణి ఎన దుయిరే ॥
5. కణ్ణి ఎనదుయిర్ । కాదల్ కనక చ్చోది ముడి ముదాలా ।
ఎణ్ణిల్ పల్ కలంగళుం । ఏలుం ఆడైయుం అః దే ॥
నణ్ణి మూ ఉలగుం । నవిర్ట్రుం కీర్తియుం అః దే ।
కణ్ణన్ ఎంబిరాన్ ఎమ్మాన్ । కాల శక్కరత్తానుక్కే ॥
6. కాల శక్కరత్తొడు । వెణ్ శంగం కై ఏందినాయ్ ।
జ్ఞాలం ముర్ట్రుం ఉండు ఉమిజం*ద । నారాయణనే ఎన్రెన్రు॥

ఓలమిట్టు నాన్ అజై*త్తాల్ । ఒన్రుం వారా యాగిలుం ।
కోలమాం ఎన్ శెన్నిక్కు । ఉన్ కమల మన్న కుఱై కజ*లే ॥
7. కుఱై కజ*ల్ గళ్ నీట్టి । మణ్ కొండ కోల వామనా ।
కుఱై కజ*ల్ కైకూప్పు వార్ గళ్ । కూడ నిన్ర మాయనే ॥
విఱై కొళ్ పూవుం నీరుం కొండు । ఏత్త మాట్టే నేలుం । ఉన్
ఉఱై కొళ్ శోది త్తిరు ఉరువం । ఎన్న దావి మేలదే ॥
8. ఎన్న దావి మేలైయాయ్ । ఏర్ కొళ్ ఏజు*లగ ముం ।
తున్ని ముర్ట్రుం ఆగినిన్ర । శోది జ్ఞాన మూర్తియాయ్ ॥
ఉన్నదెన్న దావియుం । ఎన్న దున్న దావియుం ।
ఇన్న వణ్ణమే నిన్రాయ్ । ఎన్రు ఉఱైక్క వల్లేనే ॥
9. ఉఱైక్క వల్లే నల్లేన్ । ఉన్ ఉలప్పిల్ కీర్తి వెళ్ళత్తిన్ ।
కఱై క్కణ్ ఎన్రు శెల్వన్ నాన్ । కాదల్ మైయల్ ఏరినేన్ ॥
పుఱైప్పు ఇలాద పరంపరనే । పొయ్యిలాద పరం జుడరే ।
ఇఱైత్తు నల్ల మేల్ మక్కళ్ ఏత్త । యానుం ఏత్తినేన్ ॥
10. యానుం ఏత్తి । ఏజు*లగుం ముర్ట్రుం ఏత్తి । పిన్నైయుం
తానుం ఏత్తిలుం । తన్నై ఏత్త ఏత్త ఎంగు ఎయిదుం ॥
తేనుం పాలుం కన్నలుం । అముదు మాకి తిత్తిప్ప ।
యానుం ఎంబిరానైయే ఏత్తినేన్ । యాన్ ఉయ్ వానే ॥
*11. ఉయ్ ఉపాయం మర్ట్రు ఇన్మై తేరి । కణ్ణన్ ఒణ్ కజ*ల్ గళ్ మేల్ ।
శెయ్య తామరై పజ*న । తెన్నన్ కురుగూర్ చడగోపన్ ॥
పొయ్యిల్ పాడల్ ఆయిరత్తుళ్ । ఇవైయుం పత్తుం వల్లార్ గళ్ ।
వైయం మన్ని వీర్ట్రిరుందు । విణ్ణుం ఆళ్వర్ మణ్ణూడే ॥ (2) 3263





# THIRUVAIMOZHI 4-3 KOVAIVAYAL

పరమాత్మకు చందనంగా, తిరుమాలగా, తిరువాభరణంగా ఏమి సమర్పిస్తున్నారు? పరమాత్మ ప్రణయిత్వ గుణానికి పరవశించిన ఆళ్వార్లు ఏమంటున్నారో చూద్దామా!

కోవైవాయాళ్ అవతారిక: పాలనాయ్(తి.మొ.4-2) పాశురములలో ఆళ్వార్లు అనుభవించిన ఆర్తి తీరే విధంగా పరమాత్మ వేంచేసి తన ప్రణయిత్వ గుణాన్ని (ఆళ్వార్ల త్రివిధ కరణాలనే పరమాత్మ తన తిరుమేనికి అలదే చందనంగా, పీతామ్బరంగా, తిరుమాలగా, తిరువాభరణంగా మిగిలిన భోగ్యజాతములుగా భావించిన విధము) చూపగా పరవశించి, ఆళ్వార్లు అనుగ్రహించిన పాశురములు.









AVATHARIKA





















8-3-2022






THIRUVAIMOZHI
4-3 KOVAIVAYAL

పరమాత్మకు చందనంగా, తిరుమాలగా, తిరువాభరణంగా ఏమి సమర్పిస్తున్నారు? పరమాత్మ ప్రణయిత్వ గుణానికి పరవశించిన ఆళ్వార్లు ఏమంటున్నారో చూద్దామా!

కోవైవాయాళ్ అవతారిక: పాలనాయ్(తి.మొ.4-2) పాశురములలో ఆళ్వార్లు అనుభవించిన ఆర్తి తీరే విధంగా పరమాత్మ వేంచేసి తన ప్రణయిత్వ గుణాన్ని (ఆళ్వార్ల త్రివిధ కరణాలనే పరమాత్మ తన తిరుమేనికి అలదే చందనంగా, పీతామ్బరంగా, తిరుమాలగా, తిరువాభరణంగా మిగిలిన భోగ్యజాతములుగా భావించిన విధము) చూపగా పరవశించి, ఆళ్వార్లు అనుగ్రహించిన పాశురములు.






1




CHANDANAM









PASURAM 1,2,3

తి.మొ.(4-3-1)పాశురంలో "దొండపండు వంటి ఎర్రని అధరములు కల నప్పిన్నై పిరాట్టి కొరకు వృషభముల మూపురములను విరిచినవాడా, ప్రాకారములచే చుట్టబడిన లంకకు అధిపతి అయిన రావణాసురుడు నశించే విధంగా విల్లు ఎక్కుపెట్టినవాడా, ఉత్తమజాతికి చెందిన కువలయాపీడమ్ అనే ఏనుగు దంతమును విరిచినవాడా, పుష్పము-తీర్థము సమర్పించుట వంటి శిశిరోపచారములు చేసి ఆయా అవతారములలో (కాలములలో) నమస్కరించకపోయినా... నీయొక్క అతసీపుష్ప సదృశమైన దివ్య తిరుమేనికి అలదుకునే చందనం వలె నా మనసును స్వీకరించితివా!" అంటూ తృప్తులౌతున్నారు స్వామి నమ్మాళ్వార్లు.






2




తి.మొ.(4-3-2)పాశురంలో "సర్వేశ్వరుడు, లోకాలన ఆరగించి బయల్పరిచిన నా స్వామి, అద్వితీయ విగ్రహుడైన ఆ శ్రియఃపతి... నా మనస్సే అలదే చందనముగా, నా వాఙ్మాలికే ధరించే మాలికగా, నా వాక్కులే ఉజ్వలమైన పీతాంబరముగా, నా చేతుల అరమోడ్పు(అంజలి)యే తేజోవంతమైన తిరువాభరణంగా స్వీకరించాడు" అంటూ పరవశులౌతున్నారు స్వామి నమ్మాళ్వార్లు.

తి.మొ.(4-3-3)పాశురంలో "కారణభూతమైన ఒక శరీరము కలవాడు, మూలప్రకృతి-మహత్తు అను రెండు తత్త్వములను శరీరముగా కలవాడు, సాత్విక-రాజస-తామసమనే త్రివిధ అహంకారములను శరీరముగా కలవాడు, అనేక ఇంద్రియములను శరీరముగా కలవాడు, పంచభూతములను శరీరముగా కలవాడు, సూర్యచంద్రులనే రెండు తేజస్సులను శరీరముగా కలవాడు, వీటన్నిటికీ అంతర్యామియై, ఆదిశేషుని మీద ఎక్కి (పాల)సముద్రముందు శయనించిన శ్రీమన్నారయణా! నీ శరీరానికి కావలసిన భోగ్యజాతములన్నీ నాలో ఇమిడ్చగా, (నా)ఆత్మ దుఃఖాన్ని పోగొట్టుకున్నది" కృతార్థుడనయ్యాను అంటున్నారు స్వామి నమ్మాళ్వార్లు.






3





8-3-2022











# THIRUVAMOZHI 4-3 KOVAIYAL


PASURAM 4,5,6

పూతన అవద్యం తలపెట్టాలనుకున్నది ఎవరికి?
జగత్తుకా?? కృష్ణయ్యకా???!
వక్షస్థల మాలికగా తాయార్లా? ఆళ్వార్లా??
ఆళ్వార్ల శిరస్సుకు అలంకారమేమిటి???

తి.మొ.(4-3-4) పాశురంలో "నిన్ను సంహరించాలని తలచి నీ నోటికి స్తన్యాన్ని అందించిన మాయరాక్షసి(పూతన) ప్రాణాలు తీసిన గోపాలుడైన మాయావీ, వామనా, మాధవా, చల్లని పూదండలను తెచ్చి ఆ సమయంలో నీకు నమస్కరించకపోయినా... నా ప్రాణములనే చల్లని పూమాలగా చేసి నీ ఉన్నతమైన కిరీటమునకు ఆలంకరించుకున్నావు" అంటున్నారు తృప్తిగా స్వామి నమ్మాళ్వార్లు.



KANNAN



VAMANA



PUTANA VADH




తి.మొ.(4-3-5) పాశురంలో "శ్రీకృష్ణా, నా ఉపకారకా, నా స్వామీ, కాలరూపమైన చక్రమును ధరించిన పరమాత్మా....నా ప్రాణమే పూమాలగా, నా ప్రేమనే బంగారు కాంతితో ప్రకాశించే కిరీటము మొదలైన ఆభరణములుగా, నా ప్రీతినే పైన ధరించే వస్త్రంగా, అదే ప్రేమనే ముల్లోకాలు నిన్ను సమీపించి స్తుతించుటకు తగిన కీర్తిగా చేసుకున్నావు" అంటూ తమ భాగ్యమునకు మురిసిపోతున్నారు స్వామి నమ్మాళ్వార్లు.






తి.మొ.(4-3-6) పాశురంలో "కాలచక్రముతో పాటు తెల్లని స్వచ్ఛమైన శంఖమును తన శ్రీహస్తమునందు ధరించినవాడు, (ప్రళయ సమయంలో) భూమినంతటినీ ఆరగించి - (తర్వాత) బయల్పరిచిన నారాయణా... అనీ-అనీ గొంతెత్తి నేను పిలిచినా ఏ మాత్రమూ రాకున్నావు,... రాకపోయినా నా శిరస్సుకు పద్మముల వంటి మనోహరమైన శబ్దించే నీ శ్రీపాదములే అలంకారమగును" అంటూ ఈ పాశురం నుండి తమకు స్వామిపై ఉండే ప్రణయిత్వాన్ని విశదపరుస్తున్నారు స్వామి నమ్మాళ్వార్లు.



PADMAJA AMMA GARIKI DASOHAM

ADIYEN NAMBURU
SIRISHA RAMANUJA DASI
GUNTUR

9-3-2022








PASURAM 7, 8, 9



THIRUVAIMOZHI
4-3 KOVAIYAL

ఒకరిని విడిచి ఒకరు ఉండలేనంతగా
కలసిపోయారు... ఎవరు వాళ్ళు?
మరి అంత ప్రేమ ఉన్నప్పుడు చెప్పగలరా....
మాటలతో చెప్పలేనిదా!!!

తి.మొ.(4-3-7) పాశురంలో "ధ్వనించే నీ శ్రీపాదములను చాచి భూమిని కొలిచిన అందమైన వామనుడా, విశాలమైన నీ శ్రీపాదములకు నమస్కరించేవారు చేరి ఉండువిధంగా నిలచిన మాయావీ, పరిమళభరిత పుష్పములను - తీర్థమును తీసుకు వచ్చి నిన్ను స్తుతించలేనివాడను అయినా... అపరిచ్ఛిన్నమైన, తేజోవంతమైన నీ దివ్య తిరుమేని నా ఆత్మనే ఆధారంగా కలిగి ఉన్నది" అంటూ సంతసిస్తున్నారు స్వామి నమ్మాళ్వార్లు.




తి.మొ.(4-3-8) పాశురంలో "నా ఆత్మనందు ఉండి, జాజ్వల్యమైన సప్తలోకాలలోను పూర్ణంగా వ్యాపించి, సమస్తములకు అంతరాత్మవై, స్వయంప్రకాశమై, జ్ఞానస్వరూపుడైన ఓ శ్రియఃపతి! నా ప్రాణము నీ అధీనముగా, నీ ఆత్మ నా అధీనముగా అయి ఉన్నది... ఈ ప్రకారముగా ఉన్నావు అని (నీ స్వభావం) చెప్పగలనా?" అంటూ పరమాత్మ కలయిక మాటకు అందేది కాదంటున్నారు స్వామి నమ్మాళ్వార్లు.

తి.మొ.(4-3-9) పాశురంలో "నీ (ప్రణయిత్వ) గుణమును చెప్పడానికి సమర్థుడను కాను, నీ కీర్తిప్రవాహము యొక్క తీరమును నేనెప్పటికి చేరగలను? ప్రేమచేత కలత చెంది ఉన్నాను... దోషము లేని పరాత్పరుడా! అసత్యము కాని పరంజ్యోతి స్వరూపుడా! విలక్షణమైన నిత్యసూరులు (మేల్ మక్కళ్) స్తుతించగా, నేను కూడా స్తుతించాను" అంటూ సర్వేశ్వరుని ప్రేమాధిక్యాన్ని కీర్తించడంలోని తమ అశక్తతను తెలియచేస్తున్నారు స్వామి నమ్మాళ్వార్లు.




VAMANA





OM







ANTARYAMI







PADMAJA AMMA
GARIKI DASOHAM

ADIYEN NAMBURU SIRISHA
RAMANUJA DASI GUNTUR

## THIRUVAIMOZHI 4-3 KOVAIVAYAL





**PASURAM 10,11**

**11-3-2022**

కలకాలం శ్రీవైష్ణవశ్రీతో ఇక్కడ ఉంటూ, పరమపదం కూడా ఏలాలంటే ఎలా?
ఎవరూ కీర్తించలేని భగవద్విషయాన్ని ఆళ్వార్లు ఎందుకు స్తుతిస్తున్నారు??






తి.మొ.(4-3-10) పాశురంలో "నేను స్తుతించినా, సప్తలోకాలూ స్తుతించినా, ఇంకా.. సర్వజ్ఞుడైన ఆ స్వామి తనను తాను స్తుతించినా... అలా కీర్తించి-కీర్తించి ఎక్కడ ముగించగలము? (అంతం లేని, అపరిచ్ఛిన్నమైన కీర్తి కదా!) తేనె, పాలు, పటికబెల్లం, అమృతం వలె మధురమై ఉండే నా మహోపకారకునే నేను స్తోత్రము చేసి ఉజ్జీవిస్తాను" అంటూ ఆ స్వామిని స్తుతించనిదే నిలువలేని తన స్థితిని తెలియచేస్తున్నారు స్వామి నమ్మాళ్వార్లు.






తి.మొ.(4-3-11) పాశురంలో "ఉజ్జీవించే ఉపాయము వేరొకటి లేదని నిశ్చయించి, శ్రీకృష్ణపరమాత్మ యొక్క సుందర శ్రీపాదపద్మముల విషయమై... ఎర్రని తామరలతో నిండిన చెరువులు కల దక్షిణదిక్కున ఉన్న విలక్షణమైన కురుకాపురిలో వేంచేసిన శ్రీమత్ శఠకోపమునులు అనుగ్రహించిన... అసత్యమే లేని గానరూపమైన వేయి పాశురములలో ఈ పదిపాశురములు అభ్యసించినవారు ఈ భూమి(లీలావిభూతి) యందు చిరకాలము (శ్రీవైష్ణవశ్రీతో) అమరియుండి, పరమపదముతో పాటు భూమిని కూడా పరిపాలించుదురు" అంటూ ఉభయవిభూతులను ఏలే విధంగా ఫలశృతిని కృప చేసారు స్వామి నమ్మాళ్వార్లు.















యతిరాజనాథవల్లి గోష్ఠి
4-4
మణ్ణైయిరున్దు
4-4
మణ్ణైయిరున్దు

# BOMMALA NALAYIRAM










ASMAD GURUBHYO NAMAHA

SRIMATHE RAMANUJAYA NAMAHA










4-4 MUNNAIIRUNDU



PADMAJA AMMA GARIKI DASOHAM



PICS CREDIT

ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR

**తిరువాయి మొజి*** 4 వ పత్తు - 4. మణ్ణై ఇరుందు (3264- 3274)


*1. మణ్ణై ఇరుందు తుజా*వి । వామనన్ మణ్ ఇదు ఎన్నుం ।
విణ్ణై తొజు*దు అవన్ మేవు । వైకుందం ఎన్రు కై కాట్టుం ॥
కణ్ణైయుళ్ నీర్ మల్క నిన్రు । కడల్ వణ్ణన్ ఎన్నుం అన్నే । ఎన్
పెణ్ణై ప్పెరుమయిల్ శెయిదార్కు । ఎన్ శెయిగేన్ పెయ్ వళై ఈరే ॥ (2) 3264

2. పెయ్ వళై కైగ్గళై క్కూప్పి । ప్పిరాన్ కిడక్కుం కడల్ ఎన్నుం ।
శెయ్యదోర్ జ్ఞాయిత్తై క్కాట్టి । శ్రీదరన్ మూర్త్తి ఈదెన్నుం ॥
నైయుం కణ్ణీర్ మల్క నిన్రు । నారణ నెన్నుం అన్నే । ఎన్
దైవ ఉరువిల్ శిరుమాన్ । శెయ్ గిన్రదు ఒన్రు అరియేనే ॥
3. అరియుం శెం తీయై తజు*వి । అచ్చుద నెన్నుం మెయ్ వే వాళ్ ।
ఎరియుం తణ్ కార్త్రై తజు*వి । ఎన్నుడై గోవిందన్ ఎన్నుం ॥
వెరికొళ్ తుజా*య్ మలర్ నారుం । వినై యుడై యాట్టినేన్ పెర్త్ర ।
శెరివళై మున్నై చిరుమాన్ । శెయ్ గిన్రదు ఎన్ కణ్ణుక్కు ఒన్రే ॥
4. ఒన్రియ తింగళై క్కాట్టి । ఒళి మణి వణ్ణనే ఎన్నుం ।
నిన్ర కున్ర త్తినై నోక్కి । నెడుమాలే వా ఎన్రు కూవుం ॥
నన్రు పెయ్యుం మజై* కాణిల్ । నారణన్ వందా నెన్రు ఆలుం ।
ఎన్రిన మైయల్ గళ్ శెయి దార్ । ఎన్నుడై కోమళత్తై యే ॥
5. కోమళ వాన్ కన్రై ప్పుల్గి । గోవిందన్ మేయ్ త్తన ఎన్నుం ।
పోం ఇళ నాగత్తిన్ పిన్ పోయ్ । అవన్ కిడక్కై ఈదు ఎన్నుం ॥
ఆమళవు ఒన్రుం అరియేన్ । అరువినై యాట్టి యేన్ పెర్త్ర ।
కోమళ వల్లియై మాయోన్ । మాల్ శెయిదు శెయి గిన్ర కూత్తే ॥
6. కూత్తర్ కుడ మెడుత్తు ఆడిల్ । గోవింద నామెనా ఓడుం ।
వాయ్ త్త కుజ*ల్ ఓశై కేట్కిల్ । మాయవర్ ఎన్రు మై యాక్కుం ॥
ఆయ్ చ్చియర్ వెణ్ణెయ్ గళ్ కాణిల్ । అవన్ ఉండ వెణ్ణెయ్ ఈదెన్నుం ।
పేయ్ చ్చి ములై శువై తార్కు । ఎన్ పెణ్ కొడి ఏరియ పిత్తే ॥
7. ఏరియ పిత్తి నోడు । ఎల్లా ఉలగు కణ్ణన్ పడైప్పు ఎన్నుం ।
నీరు శెవ్వే ఇడ క్కాణిల్ । నెడుమాల్ అడియార్ ఎన్రు ఓడుం ॥
నారు తుజా*య్ మలర్ కాణిల్ । నారణన్ కణ్ణి ఈదెన్నుం ।
తేరియుం తేరాదు మాయోన్ । తిరత్త నళే ఇత్తిరువే ॥
8. తిరుఉడై మన్నరై క్కాణిల్ । తిరుమాలై కండేనే ఎన్నుం ।
ఉరుఉడై వణ్ణంగళ్ కాణిల్ । ఉలగు అళందా నెన్రు తుళ్ళుం ॥
కరువుడై తేవిల్ గళ్ ఎల్లాం । కడల్ వణ్ణన్ కోయిలే ఎన్నుం ।
వెరువిలుం వీజ్వి*లుం ఓవా । కణ్ణన్ కజ*ల్ గళ్ విరుంబుమే ॥
9. విరుంబి ప్పగవరై క్కాణిల్ । వియల్ ఇడం ఉండానే ఎన్నుం ।
కరుం పెరు మేగంగళ్ కాణిల్ । కణ్ణనెన్రు ఏర ప్పరక్కుం ॥

పెరుం పుల ఆనిరై క్కాణిల్ । పిరాన్ ఉళ నెన్రు పిన్ శెల్లుం ।
అరుం పెరల్ పెణ్ణినై మాయోన్ । అలర్త్తి ఆయర్ప్పి కిన్రానే ॥
10. అయర్క్కుం శుర్త్రుం పర్త్రి నోక్కుం । అగలవే నీనోక్కు కొళ్ళుం ।
వియర్క్కుం మజై* క్కణ్ తుళుంబ । వెవ్వుయిర్ కొళ్ళుం మెయ్ శోరుం ॥
పెయర్త్తుం కణ్ణా వెన్రు పేశుం । పెరుమానే వా ఎన్రు కూవుం ।
మయర్ పెరుం కాదల్ ఎన్ పేదైక్కు । ఎన్ శెయ్ గేన్ వల్వి నై యేనే ॥
*11. వల్వి నై తీర్కుం కణ్ణనై । వణ్ కురుగూర్ చడగోపన్ ।
శొల్వి నై యాల్ శొన్న పాడల్ । ఆయిరత్తుళ్ ఇవైపత్తుం ॥
నల్వి నై ఎన్రు కర్పార్ గళ్ । నలనిడై వైకుందం నణ్ణి ।
తొల్వి నై తీర ఎల్లారుం । తొజు*దు ఎజ* వీర్త్రిరుప్పారే ॥ (2) 3274

**THIRUVAIMOZHI 4-4**
**MUNNAIIRUNDU**













Ramayana VI: The Search for Sita | Ramleela





## AVATHARIKA, PASURAM 1,2

విరహవేదనతో ఉన్న పరాంకుశనాయికను గురించి
ఆమె తల్లి ఏమంటున్నారు?
మణ్ణైయిరున్దు అవతారిక:
సర్వేశ్వరుని ప్రణయిత్వ గుణాన్ని తలచి
ఆనందపారవశ్యంలో ఉన్న ఆళ్వార్లకు ఆ
ఆనందాతిశయంతో ఏమవుతుందో అని,
ఆళ్వార్లని ధరింపచేసి ఉంచడానికి కాస్త ప్రక్కకు
వెళ్ళారు పరమాత్మ.. ఇక విరహదుఃఖంతో ఉన్న
పరాంకుశనాయిక కనపడిన వస్తువులన్నింటిలో
భగవత్సంబంధాన్ని  చూసి శిథిలమైపోతూ ఉంటే ఆమె
తల్లి అవస్థలో ఈ పాశురాలు అనుగ్రహించారు స్వామి
నమ్మాళ్వార్లు.

తి.మొ.(4-4-1)పాశురంలో "చక్కని గాజులు ధరించిన
స్త్రీలారా! నా బిడ్డ భూమిమీద కూర్చుని, తడిమి,
ఇది వామనుని భూమి అంటుంది; ఆకాశానికి
నమస్కరించి, పరమాత్మ ఆదరించే వైకుంఠము
అని చేతితో చూపిస్తుంది;  కన్నులలో నీరు నిండగా
సముద్రవర్ణుడు అంటుంది; అయ్యో! నా బిడ్డను
పెద్దపిచ్చిదానిగా చేసిన ఆస్వామిని నేనేమి చేసెదను?"
అంటూ చుట్టుప్రక్కల వారితో తన కుమార్తె స్థితిని
చెప్పి వాపోతున్నారు నాయిక తల్లి.

తి.మొ.(4-4-2)పాశురంలో "నా బిడ్డ (సముద్రమును
చూసి) మంచి కంకణములు కల చేతులు జోడించి,
ఉపకారకుడు శయనించే సముద్రము అంటుంది;
ఎర్రనికాంతి కల సాటిలేని సూర్యుని చూపి, శ్రీధరుని
రూపమిది అంటూ శిథిలమైపోతున్నది; కన్నుల నీరు
నిండగా నిలచి, నారాయణా అంటుంది; అయ్యో!
దేవతల వలె అప్రాకృతమైన సుందరరూపం,
లేడిపిల్ల వంటి కన్నులు కల నా చిన్నారి చేసే చేష్టలు
ఒక్కటీ తెలియడం లేదే!" అంటూ విచారిస్తున్నారు
పరాంకుశనాయిక తల్లి.
















**PADMAJA AMMA GARIKI DASOHAM**

**ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR**

**27-3-2022**





THIRUVAIMOZHI 4-4
MUNNAIIRUNDU






PASURAM
3,4

ముట్టుకుంటేనే కాలే నిప్పును కౌగిలించుకున్న నాయిక!! ఏమైంది ఆనక!??

తి.మొ.(4-4-3)పాశురంలో "(కాలుతుందని) తెలిసినా నా కుమార్తె ఎర్రని అగ్నిని ఆలింగినమ్ చేసుకుని అచ్యుతుడని చెబుతున్నది; విసురుగా వీచే గాలిని తడిమి గోవిందుడా అంటున్నది; పరిమళభరితమైన తులసిపుష్ప సుగంధం కలిగి ఉన్నది; పాపాత్మురాలనైన నేను కన్న ... జారుతున్న కంకణములు చేయి ముందుభాగమున కల, లేడిపిల్ల వంటి చూపులు కల ఈ చిన్నది చేసే పనులు నా కంటికి అనేకముగా కనిపిస్తున్నాయి" అంటూ పరాంకుశ నాయిక యొక్క అసంఖ్యాకమైన సాహసకృత్యాలను చెప్పలేను అని బాధపడుతున్నారు నాయికతల్లి.














తి.మొ.(4-4-4)పాశురంలో "పూర్ణచంద్రుని చూపి కాంతిగల మణివర్ణుడా అంటుంది; నిలచిన కొండను చూపి ఆశ్రితులయందు అత్యంత వ్యామోహం కలవాడా! రావయ్యా అని పిలుస్తోంది; చక్కగా కురిసే మేఘాన్ని చూసి నారాయణుడే వచ్చాడని ఆనందహేల (నృత్యం) ఆడుతుంది; ఈ విధంగా ప్రలపించేలా నా సుకుమారి అయిన కుమార్తెను భ్రమింపచేసారు" అంటూ కష్టాలను ఓర్చుకోలేని తన బిడ్డను ఇంతగా బాధిస్తావా అని స్వామిని ప్రశ్నిస్తున్నారు నాయికతల్లి.

























PADMAJA AMMA
GARIKI DASOHAM

ADIYEN NAMBURU
SIRISHA RAMANUJA
DASI GUNTUR





**THIRUVAIMOZHI 4-4 MUNNAIIRUNDU**

సమస్తలోకాలను సృష్టి చేసింది కృష్ణుడే అంటున్న నాయిక!!


తి.మొ.(4-4-5)పాశురంలో "క్రూరపాపములు కల నేను కన్న తీగవంటి సుందర సుకుమారి అయిన నా కుమార్తె... లేత(చిన్నవయస్సు)- బలిసిన దూడలను ఆలింగనం చేసుకుని గోవిందుడు మేపినవే ఇవి అంటుంది; పోతున్న పాము వెనుకనే వెళ్ళి ఆ స్వామి పడక ఇదే అంటుంది; ఇలా ఎంతవరకు బాధపడుతుందో ఏమీ తెలియకుండా ఉన్నది... ఇదంతా ఆ ఆశ్చర్యభూతుడైన శ్రియఃపతి ఈమెను భ్రమింపచేసి ఆడుతున్న ఆటలే" అంటూ దుఃఖిస్తున్నారు నాయిక తల్లి.








తి.మొ.(4-4-6)పాశురంలో "నాట్యమాడేవారు (కుంభనృత్యం కోసం) కుండ ఎత్తి నృత్యము చేస్తే చాలు గోవిందుడే అయి ఉంటాడు అని పరుగెత్తుతున్నది; మనోహరమైన వేణునాదం విన్నప్పుడు మాయావి ఐన కృష్ణుడే అంటూ మోహపడుతున్నది; గోపస్త్రీలు తెచ్చిన వెన్న చూస్తే ఆ స్వామి ఆరగించిన వెన్న ఇదే అంటుంది; పూతన స్తన్యము రుచి చూసినవాని (కణ్ణపిరాన్) కి వశపడి తీగవంటి మా అమ్మాయి కి ఎక్కిన పిచ్చే(మతిభ్రమయే) ఇది" అంటూ నాయిక వ్యామోహమెంతటిదో తెలియచేస్తున్నారు నాయిక తల్లి.






తి.మొ.(4-4-7)పాశురంలో "నా బిడ్డ ఎక్కువ భ్రమతో సమస్తలోకాలూ శ్రీకృష్ణపరమాత్మ యొక్క సృష్టి అని చెబుతున్నది; తిన్నగా భస్మాన్ని ధరించిన వారిని చూస్తే ఆశ్రితులయందు అత్యంత వ్యామోహశీలి అయిన ఆ సర్వేశ్వరుని దాసులే అని వారి వద్దకు పరుగెడుతుంది; పరిమళించే తులసిపుష్పములను చూస్తే నారాయణుని పూదండ ఇదే అంటుంది; ఈ లక్ష్మీ తుల్యురాలు తెలివి ఉన్నప్పుడు- లేనప్పుడూ కూడా (సర్వకాలములయందు) మాయావి ఐన కణ్ణన్నే ధ్యానించుచున్నది" అంటున్నారు నాయిక తల్లి.

**PASURAM 5,6,7**





**29-3-2022**




















**PADMAJA AMMA GARIKI DASOHAM**

**ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR**






# THIRUVAIMOZHI 4-4 MUNNAIIRUNDU



PASURAM
8,9

ఏ ఆలయంలో ఏ మూర్తిని చూసినా సముద్రవర్ణుడైన స్వామియొక్క కోవెలే అంటున్న నాయిక!!

తి.మొ.(4-4-8)పాశురంలో "శ్రీమంతులైన రాజులను చూసి, శ్రియఃపతినే దర్శించాను అంటుంది; మంచిరూపము (కణ్ణన్ వర్ణమును పోలిన నీలమణి, నల్లకలువ, అవిసెపూవు మొ.) కల పదార్థములను చూసినప్పుడు లోకాలను కొల్చినవాడు అని సంభ్రమముతో ఆడుతుంది; విగ్రహములు కల ఆలయాలన్నీ సముద్రవర్ణుని కోవెలలే అనుకొంటుంది; సిగ్గుపడినప్పుడు - మోహించినప్పుడు (తెలివి ఉన్నా, లేకున్నా) నిరంతరము శ్రీకృష్ణపరమాత్మ శ్రీపాదములనే కోరుతుంది" అంటున్నారు నాయిక తల్లి.




తి.మొ.(4-4-9)పాశురంలో "మహాపురుషులను చూస్తే, వారిని ఆదరించి, విశాలమైన భూమిని ఆరగించినవాడా! అంటుంది; నల్లని-పెద్ద మేఘములను చూస్తే, కృష్ణుడే అంటూ దరిచేరుటకు ఎగురుతున్నది; గొప్పది - సుందరమైనది అయిన ఆలమందల గుంపును చూసి, ఉపకారకుడైన శ్రీకృష్ణపరమాత్మ ఉన్నాడని వెంట వెళుతుంది; పొందుటకు దుర్లభమైన ఈ బిడ్డను ఆ మాయావి ప్రలపించునట్లు (జల్పించునట్లు) చేసి, మోహింపచేసాడు" అంటూ వాపోతున్నారు నాయిక తల్లి.



SWAMI VARIKI DASOHAM

PALLANDU PALLANDU




DASOHAM

ADIYEN NAMBURU SIRISHA
RAMANUJA DASI GUNTUR

30-3-2022






THIRUVAIMOZHI 4-4
MANNAIIRUNDU

**31-3-2022**



తి.ము.(4-4-10)పాశురంలో "నా బిడ్డ తెలివి తప్పిపోతుంది; చుట్టూ పట్టి పట్టి చూస్తుంది (పరమాత్మకై వెతుకుతుంది); దూరంగా చూపులు ప్రసరింపచేసి ఎంతో కాలం చూస్తుంది (స్వామిని ప్రథమం నుండి సేవించాలని); శరీరమంతా చెమట పట్టి ఉంది; వర్షము వలె స్రవించుచున్న నీరు కనులయందు తేలుతుండగా వేడినిట్టూర్పులు విడుస్తుంది; శరీరము శోషించిపోయింది; మరల కృష్ణా అంటుంది; ఓ స్వామీ రావయ్యా! అని పిలుస్తోంది; క్రూరపాపములు కల నేను... (సర్వేశ్వరుని పట్ల) మోహాతిశయంతో మిక్కిలి ప్రేమకల నా బిడ్డకు ఏమి చేయగలను?" అంటూ తల్లి పరాంకుశ నాయిక కోసం పరితపిస్తోంది.









PASURAM 10, 11

తి.ము.(4-4-11)పాశురంలో "క్రూరమైన పాపమును పోగొట్టే శ్రీకృష్ణపరమాత్మ విషయమై, సమృద్ధమైన కురుకాపురి నిర్వాహకులైన శ్రీమత్ శఠకోపమునులు వాచాకైంకర్యంగా అనుగ్రహించిన వేయిపాటలలో ఈ పదిపాశురాలు అభ్యసించడం మంచివారిపని అని ఆదరంతో అధికరించేవారు ఆనందనిలయమైన శ్రీవైకుంఠము చేరి, ప్రాచీన పాపములు పోయే విధంగా, అందరూ (నిత్యులు-ముక్తులు) ఆదరించేలా ప్రత్యేకత కలిగి ఉంటారు" అంటూ ఫలశృతిని అనుగ్రహిస్తున్నారు స్వామి నమ్మాళ్వార్లు.
ఆళ్వార్, యెమ్బెరుమానార్, జీయర్, ఆచార్య దివ్య తిరువడిగళే శరణమ్ 🙏

ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR


యతిరాజనాథవల్లి గోష్ఠి
4-5
వీత్తిరున్దు
4-5
వీత్తిరున్దు

# BOMMALA NALAYIRAM





JAYAHO RAMANUJA




ASMAD GURUBHYO NAMAHA



SRIMATHE RAMANUJAYA NAMAHA








4-5 VEETHIRINDU





**PADMAJA AMMA GARIKI DASOHAM**



**PICS CREDIT**

**ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR**

## తిరువాయి మొజి* 4 వ పత్తు - 5. వీర్ట్ఱిరుందు (3275- 3285)

*1. వీర్ట్ఱిరుందు ఏజు*లగుం । తనిక్కోల్ శెల్ల వీవిల్ శీర్ ।
ఆర్ట్ఱిల్ మిక్కు ఆళుం అమ్మానై । వెం మా పిళందాన్ తన్నై ॥
పోర్ట్ఱి ఎన్ఱే కైగళార । తొజు*దు శొల్ మాలై గళ్ ।
ఏర్ట్ఱ నొర్ట్ఱిర్కు । ఇని ఎన్నకురై ఎజు* మైయుమే ॥ (2) 3275
2. మైయ కణ్ణాల్ మలర్ మేల్ ఉఱై వాళ్ । ఉఱై మార్బినన్ ।
శెయ్య కోలత్తడం కణ్ణన్ । విణ్ణోర్ పెరుమాన్ తన్నై ॥
మొయ్య శొల్లాల్ ఇశై మాలై గళ్ ఏత్తి । ఉళ్ళ పెర్ట్ఱిన్ ।
వెయ్య నోయ్ గళ్ ముజు*దుం । వియన్ జ్ఞాలత్తు వీయవే ॥
3. వీవిల్ ఇన్బం మిగ । ఎల్లై నిగజం*ద నం అచ్చుతన్ ।
వీవిల్ శీరన్ మలర్ కణ్ణన్ । విణ్ణోర్ పెరుమాన్ తన్నై ॥
వీవిల్ కాలం ఇశై మాలైగళ్ ఏత్తి । మేవ పెర్ట్ఱిన్ ।
వీవిల్ ఇన్బం మిగ । ఎల్లై నిగజం*ద నన్ మేవియే ॥
4. మేవినిన్ఱు తొజు*వార్ । వినై పోగ మేవుం పిరాన్ ।
తూవి అం పుళ్ ఉడైయాన్ । అడల్ ఆజి* అమ్మాన్ తన్నై ॥
నావియ లాల్ ఇశై మాలైగళ్ ఏత్తి । నణ్ణ పెర్ట్ఱిన్ ।
ఆవి ఎన్నావియై । యానరి యేన్ శెయిద ఆర్ట్ఱియే ॥

5. ఆర్ట్ఱ నల్ల వగై కాట్టుం అమ్మానై । అమరర్ తం
ఏర్ట్ఱై । ఎల్లా ప్పొరుళుం విరిత్తానై । ఎమ్మాన్ తన్నై ॥
మార్ట్ఱమాలై పునైందు ఏత్తి । నాళుం మగిజ్వ*ర్ ఎయిదినేన్ ।
కార్ట్ఱిల్ మున్నం కడుగి । వినై నోయ్ గళ్ కరియవే ॥
6. కరియ మేనిమిశై । వెళియ నీరు శిరిదే ఇడుం ।
పెరియ కోల త్తడం కణ్ణన్ । విణ్ణోర్ పెరుమాన్ తన్నై ॥
ఉరియ శొల్లాల్ ఇశై మాలైగళ్ ఏత్తి । ఉళ్ళ పెర్ట్ఱిర్కు।
అరియదు ఉండో ఎనక్కు । ఇన్ఱు తొట్టుం ఇని ఎన్ఱుమే ॥
7. ఎన్ఱుం ఒన్ఱాగి । ఒత్తారుం మిక్కార్ గళుం । తన్ దనక్కు
ఇని నిన్ఱానై । ఎల్లా ఉలగుం ఉడై యాన్ తన్నై ॥
కున్ఱ మొన్ఱాల్ మజై* కాత్త పిరానై । శొల్ మాలై గళ్ ।
నన్ఱు శూట్టుం విది ఎయిదినం । ఎన్న కురై నమక్కే ॥
8. నమక్కుం పూవిన్ మిశై నంగైక్కుం । ఇన్బనై । జ్ఞాలత్తార్
తమక్కుం । వాన త్తవర్ క్కుం పెరుమానై ॥ తణ్ తామరై
శుమక్కుం । పాద ప్పెరుమానై । శొల్ మాలైగళ్ శొల్లుమారు
అమైక్క వల్లేర్కు । ఇనియావర్ నిగర్ అగల్ వానత్తే ॥
9. వానత్తుం వానత్తుళ్ ఉంబరుం । మణ్ణుళ్ళుం మణ్ణిన్ కీళ్
త్తానత్తుం । ఎణ్ దిశైయ తవిరాదు । నిన్ఱాన్ తన్నై ॥
కూన్నల్ శంగ తడ క్కైయవనై । కుడ మాడియై
వానక్కోనై । కవి శొల్ల వల్లేర్కు । ఇని మారుండే ॥
10. ఉండుం ఉమిజుం*దుం కడందుం ఇడందుం । కిడందుం నిన్ఱుం ।
కొండు కోలత్తోడు వీర్ట్ఱిరుందుం । మణం కూడియుం ॥
కండ వార్ట్ఱాల్ తనదే । ఉలగు ఎన నిన్ఱాన్ తన్నై ।
వణ్ తమిజ్* నూర్క నొర్ట్ఱేన్ । అడియార్కు ఇన్బ మారియే ॥
*11. మారి మారాద తణ్ అం మలై । వేంగడత్తు అణ్ణలై ।
వారిమారాద పైం పూం పొజి*ల్ శూజ్* । కురుగూర్ నగర్ ॥
కారి మారన్ శడగోపన్ । శొల్ ఆయిరత్తు ఇప్పత్తాల్ ।
వేరి మారాద పూమేల్ ఇరుప్పాళ్ । వినై తీర్కుమే ॥ (2) 3285

# THIRUVAIMOZHI 4-5 VEETHIRINDU









ఆళ్వార్లు తమకు ఏ కొరతా లేదంటున్నారు, ఎందుకు?


వీత్తిరున్దు అవతారిక: "మణ్ణైయిరున్దు తి.మొ.లో పరాంకుశనాయిక యొక్క అతిశయించిన దుఃఖం దూరమయ్యే విధంగా పరమాత్మ సమస్త పరివారముతో సేవ సాయించగా, స్వామి దర్శనంతో ప్రీతులైన ఆళ్వార్లు తనంత ధన్యులెవరూ లేరంటున్నారు"


తి.మొ.(4-5-1)పాశురంలో "ప్రత్యేకత కలుగువిధంగా వేంచేసి ఉండి, ఏడులోకములలో తన అద్వితీయమైన ఆజ్ఞ సాగునట్లు, అంతులేని కళ్యాణగుణాలు, అత్యధిక శాంతి కలవాడై, పరిపాలించు స్వామిని,.. క్రూరమైన గుర్రమును చీల్చినవానికి (కణ్ణపిరాన్ కి) మఙ్గళమని పలికి, చేతులారా నమస్కరించి, వాఙ్మాలికతో స్తుతించే భాగ్యాన్ని పొందిన నాకు.. ఇక ఏడు జన్మలకూ ఏమి కొరత ఉన్నది?" అంటూ సర్వేశ్వరుడై ఉండీ, ఆశ్రితరక్షణార్థమై మానవుడిగా అవతరించిన శ్రీకృష్ణపరమాత్మను గురించి పాడే భాగ్యం పొందిన తనకు ఏ కొరతా లేదంటున్నారు ఆళ్వార్లు.



AVATHARIKA PASURAM 1















ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR





THIRUVAMOZHI
4-5 VEETHIRINDU

సర్వేశ్వరుని ఆనందం కంటే ఆళ్వార్ల ఆనందం గొప్పది!!??
తాయార్ తిరునేత్రాలు నల్లగా, పెరుమాళ్ తిరునేత్రా ఎర్రగా ఎందుకుంటాయి??


తి.మొ.(4-5-2)పాశురంలో "నల్లని కన్నులు కలది, పుష్పవాసిని అయిన తాయార్లు నిత్యవాసం చేసే వక్షస్థలం కలవాడు;
ఎర్రని, అందమైన, విశాలమైన తిరునేత్రములు కలవాడు; నిత్యసూరులకు స్వామి అయినవానిని.. ఈ విశాలమైన భూమియందు ఉండే, క్రూరమైన వ్యాధులు (కర్మలు/పాపములు) నశించువిధంగా... నిండైన మాటలతో, రాగమాలికలతో స్తుతించే భాగ్యాన్ని పొందేను" అంటూ స్వామి యొక్క శ్రియఃపతిత్వాన్ని కీర్తించారు ఆళ్వార్లు.





తి.మొ.(4-5-3)పాశురంలో "అపరిచ్ఛిన్నమైన ఆనందం మిక్కిలిగా కల మా అచ్యుతుడు, అంతులేని కళ్యాణగుణనిధి, పుణ్డరీకాక్షుడు, నిత్యసూరి నిర్వాహకుడు అయిన స్వామిని... అంతులేని కాలమంతా రాగమాలికలతో స్తుతించే భాగ్యాన్ని పొంది, అంతంలేని ఆనందం యొక్క చివరి హద్దును చేరాను" అంటూ భగవదనుగ్రహ కారణంగా భగవదానందాన్ని తనలో ఇముడ్చుకోలేనంత ఆనందాన్ని పొందాను అని తృప్తులౌతున్నారు ఆళ్వార్లు.





PASURAM 2,3
















ADIYEN NAMBURU
SIRISHA RAMANUJA
DASI GUNTUR

THIRUVAIMOZHI 4-5
VEETHIRINDU



# PASURAM 4,5,6

ఆళ్వార్లకు పరమాత్మ ఎందుకు క్రమక్రమంగా తన గుణవైభవాన్ని చూపారు?
ఆళ్వార్లు ఇక నేను పొందవలసినది ఏమీ లేదు అంటున్నారు!!






4







తి.మొ.(4-5-4)పాశురంలో "ఆశ్రయించి, స్థిరంగా ఉండి, నమస్కరించే వారి (అనన్యప్రయోజనుల) పాపములు పోయేలా ఆదరించే ఉపకారకుడు, రెక్కలు కల అందమైన పక్షిని వాహనముగా కల (గరుడారూఢుడు), యుద్ధోన్ముఖమైన సుదర్శనమును కల (చక్రధారి) సర్వేశ్వరుని రాగయుక్తమైన వాఙ్మాలికలతో స్తుతించి, దరిచేరుట అనే భాగ్యాన్ని పొందిన నేను... ప్రాణభూతుడైన ఆ స్వామి నా ఆత్మను చేరిన (దిద్దుబాటు చేసిన) విధము చెప్పగలనా?!" అంటూ పరమాత్మ మహోపకారం వాచామగోచరమైనది అంటున్నారు ఆళ్వార్లు.







5









తి.మొ.(4-5-5)పాశురంలో " ఇముడునట్లు (కొద్దికొద్దిగా), విలక్షణమైన మార్గమును చూపు స్వామిని, నిత్యసూరి నిర్వాహకుని, సకలార్థములను ప్రకాశింపచేసిన నా స్వామిని (గీతాచార్యుని), వాఙ్మాలికలను కూర్చి, స్తుతించి, ప్రతిదినము ఆనందము పొందితిని,.. వాయువు కన్నా వేగంగా నా పాపములు, వ్యాధులు (కర్మలు) దహింపబడినవి" అంటూ ఈ తి.మొ. పాడి నిరతిశయమైన ఆనందాన్ని పొందానని తృప్తులౌతున్నారు ఆళ్వార్లు.








6



తి.మొ.(4-5-6)పాశురంలో "శ్యామలమైన (నల్లని) తిరుమేని, స్వల్పముగా కాటుక ధరించిన అందమైన-విశాలమైన నేత్రములు కలవాడు, నిత్యసూరులకు అధిపతియైన స్వామిని.. తగిన మాటలతో, రాగమాలికలతో స్తుతించి-ధ్యానించే భాగ్యాన్ని పొందిన నాకు ఈనాటి నుండి ఇకపై దుర్లభమైనది ఏదైనా ఉందా?!" అంటూ ఇక తను పొందవలసినది ఏమీ లేదంటూ ఆనందవీచికల్లో తేలియాడుతున్నారు ఆళ్వార్లు.

ADIYEN
NAMBURU
SIRISHA
RAMANUJA
DASI GUNTUR



# PASURAM 7,8

# THIRUVAIMOZHI 4-5 VEETHIRINDU

GOVARDHANA GIRI





KAKASURA



7





ఆళ్వార్లకు సాటి పరమపదంలో కూడా లేరా!!?
ఆళ్వార్లకు ఎందుకు ఏ కొరతా లేదు??

తి.మొ.(4-5-7)పాశురంలో "ఎల్లప్పుడు ఏకరూపుడై, తనతో సమానులు కానీ అధికులు కానీ లేనివాడు (నిస్సమాభ్యాధికుడు), సమస్త లోకములను కలగినవాడు, ఒక కొండతో (రాళ్ళ)వర్షం నుండి (ఆశ్రితులను) కాపాడిన ఉపకారకుని (గోవర్ధనగిరిధారిని).. వాఙ్మాలికలతో బాగా అలంకరించే (స్తుతించే) భాగ్యాన్ని పొందాను, ఇక నాకేమి లోటు?!" అంటూ భగవత్కృప వలనే తనకింత పరిపూర్ణత వచ్చింది అని ఆనందిస్తున్నారు ఆళ్వార్లు.



VIBHISHANA



SUGRIVA




8



తి.మొ.(4-5-8)పాశురంలో "నాకు, పుష్పవాసిని అయిన తాయార్లకు మనోహరుడు, భూలోకవాసులకు-నిత్యసూరులకు అధిపతి అయినవాడు, చల్లని తామర ధరించుచున్న శ్రీపాదములు కల సర్వేశ్వరుని విషయమై, వాఙ్మాలికలతో స్తుతించే విధము తెలిసిన నాకు విశాలమైన పరమపదంలో సాటి ఎవరు?!" అంటూ లీలావిభూతిలో ఉంటూనే పరాత్పరుని కీర్తించగలిగిన తనకు పరమపదంలో కూడా సాటి లేరంటున్నారు ఆళ్వార్లు.


NITYA VIBHUTHI





21-4-2022

ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR



THIRUVAIMOZHI
4-5 VEETHIRINDU



PASURAM 9,10,11

పెరుమాళ్-తాయార్ పోటీ పడి మరీ అనుగ్రహిస్తారు...
ఏం చేస్తే??
పరమాత్మ ఫలితమివ్వబోతుంటే ఆయన్ని అడ్డగించి
మరీ తాయార్ ఫలితమిస్తుంది?!!





తి.మొ.(4-5-9)పాశురంలో "స్వర్గమునందు, ఆకాశానికి పైనున్న లోకాలయందు, భూమియందు, భూమి క్రింద ఉన్న స్థానాలయందు విడువక ఉన్నవానిని, వినమ్రంగా వంగిన విలక్షణమైన శంఖముతో విశాలమైన శ్రీహస్తము కలవాడు, కుంభనృత్యము చేసేవాడు, నిత్యసూరులకు అధిపతి అయిన స్వామిని గురించి.. కవిత్వం (పాశురాలు) చెప్పగలిగిన నాకు ఎదురెవరున్నారు?" అంటూ పర-వ్యూహ-విభవ-అంతర్యామి- అర్చామూర్తులు అన్నింటిని గూర్చి పాడే భాగ్యం లభించిందని సంతోషిస్తున్నారు ఆళ్వార్లు.




తి.మొ.(4-5-10)పాశురంలో "ఆరగించి, బయల్పరచి, కొలిచి, విడదీసి, శయనించి, నిలచి, చేసిన అలంకారములతో ఠీవిగా వేంచేసి (కూర్చుని) ఉన్న ఆ స్వామి భూమితో కూడి ఉన్న విధం చూస్తే ఈ లోకమంతా తనదే అన్నవిధంగా ఉన్న సర్వేశ్వరుని గురించి... గొప్పద్రవిడ ప్రబంధమును చేసే భాగ్యాన్ని పొంది, భాగవతులకు ఆనందప్రదుడైతిని" అంటూ సంతసిస్తున్నారు ఆళ్వార్లు.





తి.మొ.(4-5-11)పాశురంలో "ఎల్లప్పుడు వర్షం కురిసే చల్లని అందమైన వేంకటాచలమందు వేంచేసి ఉన్న స్వామిని గురించి.. ఎప్పుడూ నీటితో నిండి ఉండే, అందమైన పుష్పములు కల తోటలచే చుట్టబడిన ఆళ్వార్ తిరునగరికి స్వామియైన-కారిసుతులు-మాఱన్ వంశస్థులైన శ్రీమత్ శఠకోపమునులు అనుగ్రహించిన వేయుపాశురాలలో ఈ పది పాశురాలు సేవించినవారికి... ఎన్నటికీ తరగని పరిమళం కల పుష్పముపై ఉన్న తాయార్లు పాపములను పోగొట్టును" అంటూ ఫలశృతిని కృప చేస్తున్నారు స్వామి నమ్మాళ్వార్లు.




ADIYEN NAMBURU
SIRISHA
RAMANUJA DASI
GUNTUR

22-4-2022





యతిరాజనాథవల్లి గోష్ఠి
4-6
తీర్ప్పారై
4-6
తీర్ప్పారై

# BOMMALA NALAYIRAM









ASMAD GURUBHYO NAMAHA

SRIMATHE RAMANUJAYA NAMAHA










4-6 THEERPAARAI



PADMAJA AMMA
GARIKI
DASOHAM



ADIYEN NAMBURU
SIRISHA
RAMANUJA DASI
GUNTUR

*1. తీర్ పారై యాం ఇని । ఎంగనం నాడుదుం అన్నై మీర్ ।
ఓర్ పాల్ ఇవ్వొళ్ నుదల్ । ఉర్ద్ర నల్ నోయ్ ఇదు తేరినోం ॥
పోర్పాకు త్తాన్ శెయిదు । అన్రు ఐవరై వెల్విత్త । మాయ ప్పోర్
తేర్ పాగనార్కు । ఇవళ్ శిందై తుజా*య్ తిశై క్కిన్రదే ॥ (2) 3286
2. తిశై గ్గిన్రదే ఇవళ్ నోయ్ । ఇదుమిక్క పెరుం దైవం ।
ఇశైప్పిన్రి । నీర్ అణంగాడుం ఇళం దైవ మన్రిదు ॥
తిశై ప్పిన్రియే । శంగు శక్కర మెన్రు ఇవళ్ కేట్క । నీర్
ఇశై క్కిర్ద్ర రాగిల్ । నన్రే ఇల్ పెరుం ఇదు కాణ్మినే ॥
3. ఇదు కాణ్మిన్ అన్నై మీర్ । ఇక్కట్టు విచ్చి శొల్ కొండు । నీర్
ఎదు వానుం శెయిదు । అంగు ఓర్ కళ్ళుం ఇరై చ్చియుం తూవేల్ మిన్ ॥
మదు ఆర్ తుజా*య్ ముడి । మాయప్పిరాన్ కజ*ల్ వాజ్* త్తినాల్ ।
అదువే ఇవళుర్ద్ర నోయిక్కు । అరు మరుం దాగుమే ॥
4. మరుందాగు మెన్రు అంగోర్ । మాయ అలవై శొల్ కొండు । నీర్
కరుం శోరుం । మర్త్ర శెంజోరుం కళన్ ఇజై*త్తు ఎన్ పయన్ ॥
ఒరుంగాగవే ఉలగేజుం* విజుం*గి । ఉమిజిం*దిట్ట ।
పెరుం దేవన్ పేర్ శొల్ల కిర్కిల్ । ఇవళై ప్పెరు దిరే ॥
5. ఇవళై ప్పెరుం పరిశు । ఇవ్వణం గాడుదల్ అన్రు అందో ।
కువళై త్తడం కణ్ణుం । కోవై శెవ్వాయుం పయంద నళ్ ॥
కవళ క్కడా క్కళిరట్ట పిరాన్ । తిరు నామత్తాల్ ।
తవళ ప్పొడి కొండు । నీర్ ఇట్టిడు మిన్ తణియుమే ॥
6. తణియుం పొజు*దిన్రి । నీర్ అణం గాడుదిర్ అన్నై మీర్ ।
పిణియుం ఒజి*గ్గిన్ర దిల్లై । పెరుగుం ఇదు అల్లాల్ ॥
మణియిన్ అణి నిర । మాయన్ తమర్ అడి నీరుకొండు ।
అణియ ముయలిన్ । మర్ద్ర ఇల్లై కండీర్ ఇవ్వణం గుక్కే ॥
7. అణంగుక్కు అరు మరుం దెన్రు । అంగోర్ ఆడుం కళ్ళుం పరాయ్ ।
శుణంగై ఎరిందు । నుం తోళ్ కులైక్క ప్పడుం అన్నైమీర్ ॥
ఉణంగళ్ కెడ । కజు*దై ఉదడు ఆట్టం కండు ఎన్ పయన్ ।
వణంగీర్ కళ్ మాయప్పిరాన్ । తమర్ వేదం వల్లారైయే ॥

8. వేదం వల్లార్ గళై కొండు । విణ్ణోర్ పెరుమాన్ తిరు
ప్పాదం పణిందు । ఇవళ్ నోయ్ ఇదు । తీర్తు క్కొళ్ళాదు పోయ్ ॥
ఏదం పరైందు । అల్ల శెయిదు । కళ్ ఊడు గళాయ్ త్తూయ్ ।
కీద ముజ*విట్టు । నీర్ అణం గాడుదల్ కీజ్* మైయే ॥
9. కీజ్* మైయినాల్ అంగోర్ । కీజ్* మగన్ ఇట్ట ముజ్* విన్ కీజ్* ।
నాజ్* మై పల శొల్లి । నీర్ అణంగాడుం పొయ్ కాణ్ గిలేన్ ॥
ఏజ్* మై పిరప్పిక్కుం శేమం । ఇన్నోయ్ క్కుం ఈదే మరుందు ।
ఊజ* మై ఇల్ కణ్ణ పిరాన్ । కజ*ల్ వాజ్* తుమిన్ ఉన్నిత్తే ॥
*10 . ఉన్నిత్తు మర్ద్రొరు దైవం తొజా*య్ । అవనై అల్లాల్ ।
నుం ఇచ్చై శొల్లి । నుం తోళ్ కులైక్క ప్పడుం అన్నైమీర్ ॥
మన్న ప్పడు మరై వాణనై । వణ్ దువరాపతి
మన్ననై । ఏత్తుమిన్ ఏత్తుదలుం । తొజు*దు ఆడుమే ॥ (2)
*11. తొజు*దు ఆడి తూమణి వణ్ణనుక్కు । ఆళ్ శెయిదు నోయ్ తీరంద ।
వజు*వాద తొల్ పుగజ్* । వణ్ కురుగూర్ శడగోపన్ ॥ శొల్
వజు*వాద ఆయిరత్తుళ్ । ఇవై పత్తు వెరిగళుం ।
తొజు*దు ఆడిప్పాడ వల్లార్ । తుక్క శీల మిలర్ గళే ॥ (2) 3296

# THIRUVAMOZHI 4-6 TEERPAARAI




పరాంకుశ నాయికకు తెలివి రావాలంటే ఏం చెయ్యాలి?
స్పృహ తప్పిన నాయిక స్నేహితురాలు ఏమంటున్నారు?



తీర్పారై అవతారిక: "సర్వేశ్వరుని పరిపూర్ణ కృపతో నిరతిశయ ఆనందంలో ఉన్న ఆళ్వార్లు పరమాత్మతో ప్రత్యక్ష సంశ్లేషం కోరుకుని, అది లభింపక, కలత చెంది, మరల పిరాట్టి అవస్థను పొంది, అంతులేని దుఃఖంతో స్పృహ తప్పగా ఆమె బంధువులంతా నాయిక స్థితికి మోహపడి... ఈమె స్థితికి కారణం ఏ క్షుద్రదేవతా ఆవేశమో, దృష్టి దోషమో అని భావించి, దేవతాంతర పూజ చేయ ప్రయత్నింపగా, నాయిక యొక్క స్నేహితురాలు వారి ప్రయత్నాన్ని వారించి, పరాంకుశనాయిక స్వస్థత కోసం భగవన్నామస్మరణ, భాగవతపాదధూళి సంస్పర్శనము మాత్రమే పరిహారమని ఉపదేశించారు ఈ తి.మొ.లో. తోళ్ళిమార్ (స్నేహితురాలు) అవస్థలో ఆళ్వార్లు."

4-6

AVATHARIKA







Bharat Meets Rama - India Parenting



Bharatkund Nandigram From Ayodhya : Know Abo...







periya thiruvandhAdhi – dhivya prabandham

SWAMI NAMMALWAR




thiruvirutham – dhivya prabandham

4 DIVYA PRABANDHAS











Ravana shows Rama's head to Sita – Ramayana -...





AVATHARIKA

23-4-2022






ADIYEN NAMBURU SIRISHA RAMANUJA DASI GUNTUR

THIRUVAIMOZHI 4-6
THEERPAARAI



PASURAM 1,2





పరాంకుశ నాయికకు వచ్చిన వ్యాధి ఏమిటి? దానికి విరుగుడేమిటి?
నాయిక వ్యాధి పోవడానికి చెలికత్తె ఏ ఉపాయం చెప్పింది?

తి.మొ.(4-6-1)పాశురంలో "ఓ తల్లులారా! ఈమె బాధ పోగొట్టేవారిని మనం ఎక్కడ వెతుకుతాము? పరిశీలించి చూడడం వలన ఈ సుందరముఖి పొందిన గొప్పదైన వ్యాధిని తెలుసుకున్నాము; యుద్ధములో సేనను తానే విభజించి, ఆనాడు పంచపాండవులను జయింపచేసినవాడు, మాయాయుద్ధంలో రథసారథ్యం చేసిన ఆ స్వామి గురించి ఈమె మనసు కలత చెంది మోహించుచున్నది" అంటూ పరాంకుశనాయిక యొక్క వ్యాధికి కారణమేదో చెప్పి, ఆమె బంధువులు చేస్తున్న పరిహారం సరి కాదంటున్నది చెలికత్తె.




తి.మొ.(4-6-2)పాశురంలో "ఓ తల్లులారా! మీరు భ్రమపడుతున్నారు, ఈమె వ్యాధి సర్వాధికమైన పరమాత్మ వలన వచ్చింది; తగని విధంగా మీరు దైవావిష్టులై ఆడుతున్న ఆ అల్పదైవం వలన వచ్చింది (అనుకుంటున్నారు) కాదు, (ఇక) భ్రమించకుండా శంఖచక్రములు అని ఈమె వినేలా మీరు చెప్పగలిగితే, ఈమె చక్కగా జీవిస్తుంది, ఇది తెలుసుకోండి" అంటూ భగవద్విషయాన్ని చెప్పడమే నాయిక వ్యాధికి తగిన చికిత్స అంటున్నారు చెలికత్తె.
ఆళ్వార్, యెమ్బెరుమానార్, జీయర్, ఆచార్య దివ్య తిరువడిగళే శరణమ్🙏







ADIYEN NAMBURU SIRISHA
RAMANUJA DASI GUNTUR








4-6 THEERPAARAI

మంచి ఎవరు చెప్పినా వినాలి!! ఆడ-మగ, చిన్న-పెద్ద బేధం లేకుండా!
